మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్న మున్సిపల్ అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 19, ప్రభాతవార్త :**

ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం, రూట్ ఆఫీసర్లు, పోలింగ్ బూత్‌ల ఎంపిక, బ్యాలెట్ బాక్సుల సేకరణ వంటి ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తరువాయి తదుపరి కార్యక్రమా లకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. మున్సిపాలిటీలోని 38 వార్డులలో, మూడు వార్డులకు కలిపి ఒక రిటర్నింగ్ ఆఫీసర్ను నియామకం చేశారు. మొత్తం 15 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు 13 రూట్‌లను ఎంపిక చేశారు. ఒక ఆఫీసర్‌కు రెండు రూట్లను అప్ప గించారు. 121 పోలింగ్ బూత్‌లకు 242 పోలింగ్ బాక్సులను సేకరించారు. ఓట్ల సామాగ్రి పంపిణీకి అవసరమైన కేంద్రంను ప్రభుత్వ తార డిగ్రీకాలేజ్‌ను ఎంపిక చేశారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 83668 మంది ఓటర్లు ఉన్నారు. 41579 మంది పురుషులు, 42081 మంది మహిళ ఓటర్లు ఉన్నారు అత్యధికంగా 2932 ఓటర్లు, 11 అవార్డులో ఉన్నారు. అత్యల్పంగా1450 ఓటర్లు, 17 వార్డులో ఉన్నారు.

### మాజీ ఎంపిపిఐ దాడి చేసిన...

## 14 మందిపై కేసులు.. ఆరుగురికి రిమాండ్

**అల్లాదుర్గం, జనవరి 19, ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంజి యాదవ్‌లపై దాడిచేసిన 14 మందిపై కేసు నమోదు చేసి ఆరుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం...పంచాయతీ స్థలం విషయంలో అనిల్‌కుమార్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి గొడవకు దిగి రాళ్లతో దాడి చేసిన వారిపై సిసి కెమెరాలు పుటేజ్ ఆధారంగా విచారణ చేసి పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడి చేసిన వారిలో మద్దూరి సురేష్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, ఆవుల సుధాకర్, బుగుడాల యాదయ్య, కే రేవంత్, మంగలి పాండు, సిందోల్ సతీష్, మాదారం నరసింహులు, శ్రీకాంత్, పంది ముక్కుల మధు, మద్దూరరి కృష్ణగౌడ్, బగిలి నాగిశెట్టిలతో పాటు సర్పంచ్ మద్దూరి సౌమ్యలపై కేసు నమోదు చేశామన్నారు. కేసు నమోదు చేసిన వారిలో ఆరుగురిని రిమాండ్‌కు తరలించినట్లు, 8 మంది పరారిలో ఉన్నట్లు పేర్కొన్నారు. దాడి చేసిన ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## సర్పంచ్‌లు నిబద్ధతతో పనిచేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్‌లకు దేవుడు ఇచ్చిన ఒక సువర్ణ అవకాశమని ఈ అవకాశాన్ని అతి పవిత్రంగా భావించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధి లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్జీఎస్ఎ, టిజిఐఆర్‌డి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయతీలో ఏ పని చేసినా నిబద్ధతతో చేయాలన్నారు. గ్రామంలో ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఎలా తీర్చిద్దిద్దడానికి ఒక ప్రణాళికను రూపొందించుకోవడానికి శిక్షణ తోడ్పడుతుందాన్నరు.తాగునీరు, పారిశుధ్యం, సీసీ రోడ్లకు మొదటి ప్రాధాన్యతగా భావించాలని సూచించారు. పన్నులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల గ్రాంట్‌లను చూసుకుని ఖర్చుచేసే బాధ్యత సర్పంచ్‌లదేనని తెలిపారు. గ్రామాల్లో ఏ పనిచేసినా వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పంచాయతీ తీర్మానాల ఆధారంగానే పారదర్శకంగా పని చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించే పలు స్టాల్‌లను ప్రారంభించి సర్పంచ్‌లకు అర్థం అయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు జయదేవ్ ఆర్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది'లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**పాపన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త :** సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధవహించినప్పుడే ఉన్నతస్థాయికి చేరవచ్చని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ ఏ మేరకు అయింది? ఎలా చదువుతున్నారు? అని అడిగారు. విద్యార్థులు సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి విద్యార్థిపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని, విద్యార్థులు పాఠశాలకు క్రమంతప్పకుండా వచ్చేలా చూడాలని, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొండపాకలో నూతనంగా నిర్మింస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పైరవీలు వద్దు.. నేరుగా కలవండి

### మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, సమస్యలను తెలుసుకుని పరిశీలించారు.ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీచేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని పేర్కొన్నారు.

## గవర్నర్‌కు ఆర్టీసీ కార్మికుల ఉత్తరాల పోస్ట్‌లు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త :** గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్టీసీకార్మికులు పలు డిమాండ్లతోకూడిన ఉత్తరాలను సోమవారం పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.కార్మికులకు ఇవాల్సిన రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి అపాయింట్‌మెంట్ డేను ప్రకటించి ప్రభుత్వంలో విలినం చేసేలా గవర్నర్ చొరవా చూపాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహేందర్, రామ్మోహన్‌రెడ్డి, పరమేశ్వర్, సుధాకర్, చారి, కృష్ణ, విజయ్, వీఎస్ రెడ్డి, బాబా, మోహన్, స్వామి, రాజిరెడ్డి, చారి ఉన్నారు.

## పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

### నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట, నర్సింగి, మెదక్, హవేలీఘనాపూర్(4) మండలంలోని 100 మంది సర్పంచులకు 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, శిక్షణలో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి విపత్తుల సమయంలో సర్పంచ్‌ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామ పంచాయతీల నిర్మాణం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. పంచాయతీరాజ్ చట్టంలోని ప్రతీ అంశాన్ని సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్య, వైద్యం పేదలకు అందేలా కృషి చేయాలన్నారు. మానవత్వ కోణంలో పనిచేయాలనీ సూచిస్తూ డిజిటల్ గవర్నెన్స్‌కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్ తదితర అంశాలపైనా సర్పంచ్‌లకు అవగాహన ఉండాలని తెలిపారు. సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలనీ, పేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందన్నారు. గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్‌దే అని తెలిపారు. వార్డులలో ఓటు వేసినవారిని, వేయనివారిని ప్రభుత్వ పథకాల్లో సమానస్థాయిలో చూడాలన్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి, సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలని చెప్పారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, వర్షాకాలంలో నీటినిల్వ తొలగింపు, సీజనల్ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి.రవీందర్, డిపివో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్లు డిఎల్‌పివో సురేష్, సాయిబాబా, ఎంపిడిఓలు చిన్నరెడ్డి, షాజీవోద్దీన్, తిరుపతిరెడ్డి, మోజామ్, మహిపాల్‌రెడ్డి, ముజీబ్, సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జాతీయ అధ్యక్షుడు సుదీప్ దత్త

## 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు జాతీయ అధ్యక్షుడు సుదీప్ దత్త

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 19, ప్రభాతవార్త :** కార్మికుల హక్కులను విచ్ఛిన్నం చేసే 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని, పేదలను కొట్టి పెద్దలకు న్యాయం చేయడమే మోదీ పాలనా అని సీఐటీయూ జాతీయ అధ్యక్షులు సుదీప్‌దత్త అన్నారు. సంగారెడ్డిలో కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పిఎస్‌ఆర్ గార్డెన్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదీప్ దత్త మాట్లాడుతూ దేశం అంటే అంబానీ ఆదానీలు కొద్ది మంది కార్పొరేట్లు అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. కార్మికులు, కర్షకుల, సామాన్య ప్రజల హక్కుల కోసం మనం కదలితే ఆపేది ఎవరన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెతో కళ్ళు తెర్పిస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశం అంటే అదాని, అంబానీ ఇంకా కొంతమంది కార్పొరేట్లే అనుకుంటున్నారు. కానీ దేశం అంటే కార్మికులు, రైతులు, రైతు కూలీలు, శ్రామిక మహిళ ఇతర సామాన్య ప్రజానీకమంతా అనే విషయం పక్కన పెడుతున్నారన్నారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, సాయిలు, నాయకులు మాణిక్, రాజయ్య, మహిపాల్, యాదగిరి, ప్రవీణ్, బాగారెడ్డి, మంజుల, విద్యాసాగర్, నాగేశ్వర్‌రావు, రైతు సంఘం నేతలు గొల్లపల్లి జయరాజు, రాజయ్య, భూషణం, రమేష్‌గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నర్సింలు, అమృతమ్మ. యేసోబ్, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన ఉండాలి

### హుస్నాబాద్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ యోగేశ్వర్‌సింగ్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** రోడ్డు భద్రతపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ యోగేశ్వర్‌సింగ్ అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిడి నర్సింహారెడ్డి, కోశాధికారి కాయిత శ్రీధర్‌రెడ్డి సహకారంతో సిద్దార్థ పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రత నియమ నిబంధనలపై ముగ్గుల పోటీ నిర్వహించడం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరాన్ని ప్రతిబింబించేలా ముగ్గులు వేశారన్నారు. పోటీల వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెరగడంతో పాటు భవిష్యత్తులో మంచి వాహనదారులుగా తీర్చిదిద్దగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ రవీందర్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : సర్పంచ్

**నంగునూర్, జనవరి 19, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ చేర్యాల రాజు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహించారు. గ్రామసభలో పకడ్బంధీగా పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని ఆరోగ్యానికి హాని చేసే కోన కార్పస్ చెట్లను తొలగించి వాటి స్థలంలో మంచి మొక్కలు నాటాలని బాల వికాస వాటర్ ప్లాంట్ పునరుద్దరణ చేయాలని గ్రామస్తుల సహకారంతో కోతుల బెడదను అరికట్టాలని చర్చించారు. అలాగే లూస్ పోల్స్ ఉన్నాయో గుర్తించి అక్కడ విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పర్మిషన్ ఫీజు తగ్గించాలని పలు తీర్మాణాలు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలకుంట్ల యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అనిత, మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు, మాజీ ఎంపిటిసి కలకుంట్ల నర్సింహులు, వార్డు సభ్యులు, లైన్‌మెన్,అంగన్‌వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎం,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ చేర్యాల రాజు



ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిని పరిశీలిస్తున్న హరీష్‌రావు

### ఆయుష్, యూనాని, హోమియో ఆసుపత్రులను

## అందుబాటులోకి తేవాలి : ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో రూ.10 కోట్లతో నిర్మించి పూర్తిదశకు చేరుకున్న ఆయుష్, యూనాని, హోమియో ఆసుపత్రి సేవలను 15 రోజుల్లో అందుబాటులోకి తేవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిని ఆయన సోమవారం సందర్శించారు. మిగులు పనులు, అవసరమైన పనులపై ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయుష్ ఆసుపత్రికి సంబంధించిన అన్ని సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఆయుష్, యునాని, హోమియోకి సంబంధించిన వైద్యులు, థెరఫిస్ట్‌లను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు సేవలు అందించాలన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న వెయ్యి పడకల ఆసుపత్రి పనుల ముమ్మరంగా చేపట్టాలన్నారు. జూన్‌లో వెయ్యి పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చి వైద్య సేవలు అందించాలన్నారు. వెయ్యి పడకల ఆసుపత్రి పూర్తి అయితే ఎంఆర్ఐ స్కాన్, క్యాత్ లాబ్, క్యాన్సర్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. కరీంనగర్ రోడ్డులో అసంపూర్తిగా ఉన్న నర్సింగ్ కళాశాల పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.రెండు యేండ్లుగా పనులు జరగడం లేదని పనులు వేగవంతం చేసి అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం ఆయుష్ ఆసుపత్రి సమీపంలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను సందర్శించి మందుల సరఫరాను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట వైద్యాధికారులు, బిఆర్ఎస్ నాయకులు సంతోష్, అల్లంఎల్లం తదితరులు ఉన్నారు.

### కొత్తచెరువు, ఎల్లమ్మ చెరువుల అభివృద్ధి పనులకు ఉత్తర్వులు జారీ

**హుస్నాబాద్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కొత్త చెరువుకట్ట, ఎల్లమ్మచెరువు పునరుద్ధరణకు ఇరిగేషన్ శాఖ నుండి రూ.749. 10 లక్షల(7 కోట్ల 49 లక్షల 10 వేలు)తోపాటు ఎల్లమ్మ చెరువు అడ్డుకట్టకు నీటి పారుదల కాలువల పునరుద్ధరణకు 274.0 లక్షలకు (2 కోట్ల 74 లక్షలు) పరిపాలన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కొత్త చెరువు అభివృద్ధికి, ఎల్లమ్మ చెరువు కాలువల పునరుద్ధరణకు నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

### వార్తకు స్పందన

## ప్రభుత్వ భూమిలో సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులు



ప్రభుత్వ భూమిలో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

**కొండపాక, జనవరి 19, ప్రభాతవార్త:** కొండపాకశివారులోని ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 157లో 2 ఎకరాల భూమి కబ్జాకు గురైందని, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రైవేట్ పాఠశాల యాజమాని కబ్జా అంటూ ఈ నెల 19న సోమవారం 'వార్త' పత్రికలో ప్రచురితమైన కథనానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి స్పందించారు. పత్రికలో వార్తను చూసిన ఆమె కొండపాక తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డిని 157 సర్వే నంబర్‌లోని ప్రభుత్వభూమిని సర్వే చేయించి, రిపోర్టు ఇవ్వాలని ఆదేశించినట్లు తహసీల్దార్ తెలిపారు.. ఈ మేరకు ఆయన ఆర్ఐ బాలకిషన్,సర్వేయర్‌లను ఆదేశిస్తు కబ్జాకుగురైన భూమిని సర్వే చేయడానికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోరెండు రోజుల్లో సర్వే పనులు పూర్తిచేసి కలెక్టర్ ఆదేశించిన మేరకు హద్దురాళ్లు ఏర్పాటు చేసి, ముళ్లకంచెను వేయిస్తామని తెలిపారు.

## మేడారం జాతర భక్తులకు విడిది ఏర్పాటు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :**

మండలంలోని పందిల్ల గ్రామ శివారులోగల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద మేడారం జాతర తిరుగు ప్రయాణ భక్తులకు విడిదిని సోమవారం సర్పంచ్ తోడేటి రమేష్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన కొద్ది సంవత్సరాల నుండి మేడారం సమ్మక్క సారక్కల జాతరలకు వెల్లిన భక్తులు తమ గ్రామంలోని తిరుగు ప్రయాణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద విడిది ఏర్పాటు చేసుకొని ఎదురు పిల్లను చేసి సహపంక్తి వనభోజనాలు చేసి వారి ఇంటికి ప్రయాణం అవుతారన్నారు. భక్తుల సౌకర్యార్థం వారికి అవసరమైన ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, చైర్మన్‌లు

**రామచంద్రాపురం, జనవరి 19, ప్రభాతవార్త:**

నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్తులో దేశ అభివృద్ధికి దోహద పడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు, రామచంద్రాపురం మండల పరిధిలోని కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026ను టీజిఐసి చైర్మన్ తూర్పు నిర్మలజయప్రకాశ్‌రెడ్డి, ఎస్సీ ఈ ఆర్‌టి డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి సైన్స్‌ఫెయిర్‌ను కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దక్షిణ భారత దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ ప్రదర్శనలు ప్రదర్శించనున్నారన్నారు. భారత దేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర కీలకమమన్నారు. భారత్ భవిష్యత్తు శాస్త్ర సాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో శాస్త్రీయ దృక్పదాన్ని ప్రోత్సాహించడం ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ ఎస్సీ ఆర్టీ విఐటిఎం,విద్యాశాఖల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. సైన్స్‌ఫెయిర్‌లో ఇండివిద్యువల్, గ్రూప్,టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, 24 ఎస్‌జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. 400 మందికిపైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని చెప్పారు. నిత్యం 4 వేల మంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌ను వీక్షించేలా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి ముందు ఆయా పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్ప నగేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపాల్ కీర్తిరెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడిలు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, జూరీ సభ్యులు, డిఈఈఓ వెంకటేశ్వర్లు,జిల్లా సైన్స్ అదికారి సిద్దారెడ్డి, గైడ్ టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త

### కూతురుని రోకలిబండతో కొట్టి భర్త ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో భార్య గొంతుకోసి హత్య చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు ఆదర్శనగర్‌లో జరిగింది. టూ టౌన్ పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దున్నపోతుల ఎల్లయ్య భార్య శ్రీలత(32) కూతురు హర్షిత(16), కొడుకు అజయ్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో పదేళ్లుగా నివాసముంటున్నారు. బతుకు దెరువు కోసం హైదారాబాద్ వెళ్లిన ఎల్లయ్య తిరిగి పది రోజుల క్రితం సిద్దిపేటకు వచ్చి ఆదర్శనగర్‌లో కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. కుటుంబ కలహాలతో భార్యపై అనుమానం పెంచుకున్న ఎల్లయ్య ఆదివారం రాత్రి మద్యం తాగి వచ్చి నిద్రలో ఉన్న భార్య శ్రీలత గొంతుకోసి అడ్డువచ్చిన కూతురు హర్షితను రొకలిబండతో కొట్టినట్లు తెలిపారు. ఇంట్లోఉన్న కుమారుడు అజయ్ సంఘటనను చూసి పారిపోయి స్థానికులకు సమాచారం అందివ్వడంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు.ఎల్లయ్య గొంతుకోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. తీవ్ర గాయాలకు గురైన ఎల్లయ్య, కూతురు హర్షితను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎల్లయ్య, హర్షితల పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని ఏసిపి రవీందర్‌రెడ్డి, టూటౌన్ సీఐ ఉపేందర్ సందర్శించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## ఐదుగురికి రూ.50వేల జరిమానా

**గజ్వేల్ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి రూ.50వేల జరిమానా విధించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 9 మందికి రూ.45వేల జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్‌లోని పలు ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన వాహనాల తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురిని సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరు పరచగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపారు.

## శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాల పంపిణీ




శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాలను అందజేస్తున్న రామరాజు

**గజ్వేల్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**
భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాలను భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు సోమవారం గజ్వేల్ పట్టణంలోని విశ్వతేజ కళాశాలలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామ నామం విశిష్టత, గొప్పతనాన్ని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొడారి రాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్, అధ్యాపకులు బి.చందు, డి.బాలయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎ.జలపతి, సి.శుషీల్, బి.భాస్కర్, పి.మల్లారెడ్డి, కె.ప్రవీణ్ పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 19, ప్రభాతవార్త:**
ఇంద్రేశం మున్సిపల్‌పరిధిలోని ఐనోలుగ్రామంలో సోమవారం నిర్వహించిన మల్లికార్జునస్వామి జాతరలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు గ్రామీణప్రాంతాల్లో నిర్వహించే జాతరలు ప్రతీకలని అన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐ వినాయక్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

**-రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
రెవెన్యూ శాఖలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే తమ ధ్యేయమని అదేవిధంగా అర్హులైన రెవెన్యూ ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పించడానికి కృషిచేస్తానని రెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోగల ఓఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మెదక్‌జిల్లా రెవెన్యూసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్‌రెడ్డి, నాయకులు బిక్షం, రాధాబాయి, మండల తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా కమిటీ ఏర్పాటు...**
రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా టిజి ఆర్ఎస్ఏ మెదక్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కాసిని మహేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, జిల్లా ఉపాధ్యక్షులుగా చౌహాన్ జనరల్ సెక్రటరీగా నవీన్‌కుమార్, శ్రీకాంత్, ఫైజల్, రాధాకృష్ణ, కోశాధికారిగా వరలక్ష్మి, జాయింట్‌సెక్రెటరీగా స్వప్నవెంకటేష్ రాజేష్, ఆర్గనైజింగ్‌సెక్రటరీ అమరేశ్వరిలను, నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, జనరల్ సెక్రెటరీ బిక్షం, నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సిద్ధి రాంరెడ్డి, ఫైజల్ తదదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**-ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్‌రెడ్డి**



ఎన్టీఆర్‌కు ఘననివాళులు అర్పిస్తున్న మహేందర్‌రెడ్డి తదితరులు

**జిన్నారం, జనవరి 19, ప్రభాతవార్త:**
నందమూరి తారక రామారావు 30వవర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్‌నాయకులు గుండ్ల మహేందర్‌రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి ఘననివాళులర్పించారు. బొల్లారం 272వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను గుండ్ల మహేందర్‌రెడ్డి స్మరించుకున్నారు. కార్యక్రమంలో వీరచారి, దమయ్యనాయుడు, సందీప్‌రెడ్డి, ప్రభు, జగదీష్, దినేష్, భవాని, ప్రవీణ్‌వర్మ, హరీష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న యువకులు

**వెల్దుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:**
యువకులు స్వచ్ఛభారత్ కోసం నడుంబిగించి సోమవారం రోడ్లపై ఉన్న చెత్తను తొలగించారు. ఆదర్శగ్రామమేలక్ష్యంగా గ్రామంలోని జైభీమ్‌యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రంచేశారు. అలాగే ప్రధానవీధుల్లో చెత్తాచెదారాన్ని శుభ్రంచేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద సైతం చెత్తాచెదారంతో నిండి ఉండడంతో, వాటిని తొలగించి శుభ్రంచేశారు. కార్యక్రమంలో శేఖర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లాలో 97 కి.మీ. జాతీయ రహదారి ఉంది

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:**
జిల్లాలో సుమారు 97కిలోమీటర్ల జాతీయ రహదారి ఉందని ఈ రహదారిపై అనేకచోట్ల బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని రహదారి భద్రతానియమాలు పాటించని వాహనదారులు ఈబ్లాక్‌స్పాట్‌వద్ద ప్రమాదాలకు గురవుతున్నారని జిల్లా రవాణాశాఖ ఇన్‌చార్జి అధికారి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలు 2026 సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారులు, వన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నర్సాపూర్, ముస్తాబాద్ రహదారిలోగల బ్లాక్‌స్పాట్స్ గుర్తించి వాటివద్ద జరిగిన రోడ్డుప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబసభ్యులతో ప్రమాదంనింపిన విషాదంపై వాహనదారులతో మాట్లాడించారు. కార్యక్రమంలో ఎంవిఐ శ్రీకాంత్, రవాణాశాఖ, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**గజ్వేల్ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను సోమవారం వార్డు ఇంచార్జ్ బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వేశ్వర రావు, నిమ్మ రమేష్, నరేందర్, వెంకటేష్, విమలమ్మ, స్వామి, రహీం, ప్రవీణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
**పటాన్‌చెరులో ఘనంగా ప్రారంభమైన మైత్రి క్రికెట్ కప్ పోటీలు**

**పటాన్‌చెరు, జనవరి 19, ప్రభాతవార్త:**
నేటితరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీని సోమవారం లాంఛనంగాప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7కోట్ల50లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్‌కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడలపైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు కె.సత్యనారాయణరెడ్డి, సి.సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, సిఐ వినాయక్‌రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంతరెడ్డి, కబడ్డీ జాతీయక్రీడాకారుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, నర్రా బిక్ష పతి, ఇక్బాల్, శ్రీధర్‌చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఎల్లయ్య, గిరి, సంజీవరెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



బ్యాటతో బాలును కొడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## టిఆర్ఎస్ యువనాయకుడు కాంగ్రెస్‌లో చేరిక

**-సొంతగూటికి చేరిన రాజేష్‌రావు**



పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు రాజేష్‌రావు సోమవారం పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈమేరకు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్న రాజేష్‌రావుకు ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తాచూపాలి

**-బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సాపూర్ మున్సిపల్‌లోని 15వార్డుల్లో బిజెపిపార్టీ బలపరిచిన అభ్యర్థులు బరిలో ఉంటారని విజయంతో బిజెపి పార్టీ సత్తా చూపిస్తుందని బిజెపిపార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు మురళీయాదవ్‌లు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మెదక్‌జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నర్సాపూర్ మున్సిపల్ త్రిసభ్య కమిటీ కన్వీనర్ రాజమల్లారెడ్డి, కో-కన్వీనర్లు, సర్పంచి దయాకర్ ప్రతి వార్డునుండి కౌన్సిలర్‌గా పోటీచేయాలనుకున్న ఆశావహుల పేర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు రాధామల్లేష్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తోపాటు రాష్ట్ర బిజెపి ఓబిసి ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు భుచ్చేష్‌యాదవ్, నారాయణరెడ్డి, మాజీకౌన్సిలర్లు రమేష్‌యాదవ్, ఎరుకల యాదగిరి, జిల్లా కార్యదర్శులు బాదే బాలరాజ్, అశోక్ సాదుల, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు రమేష్‌గౌడ్, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, మాజీ అసెంబ్లీకన్వీనర్ రమణరావు, పట్టణాధ్యక్షులు నీరుడి చంద్రయ్య, ఓబీసీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, పట్టణ ప్రధానకార్యదర్శులు సంగసని రాజు, రామ్‌రెడ్డి, బిజెపి నాయకులు మహేందర్, సంగమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగాహన

**గజ్వేల్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**
జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం గజ్వేల్ మండలం కొడకండ్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిబంధనలపై జిల్లా ఎంవిఐ నేహా, కుకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్‌లు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులు రోడ్డుపై నడిచే సమయంలో ఎడమవైపు మాత్రమే నడవాలని, ఎట్టి పరిస్థితుల్లో మైనర్‌లు డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం, కాగా మైనర్‌లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠ్యాంశాల బోధన విషయ సూచిక ప్రకారం పూర్తిచేయాలి

**సదాశివపేట, జనవరి 19, ప్రభాతవార్త:**
పాఠ్యాంశాల బోధన విషయసూచిక ప్రకారం పూర్తిచేయాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ అన్నారు. సోమవారం సదాశివపేట మండలంలోని ఏటిగడ్డ సంఘం లోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు, మాలపహాడ్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో వివిధ అంశాలను పరిశీలించడం జరిగిందని, మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు, టీచర్స్‌లతో సమావేశంలో మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన విషయసూచిక ప్రకారం క్రమబద్ధంగా, సమర్థవంతంగా జరగాలన్నారు. పాఠ్యాంశాల పూర్తి, విద్యార్థుల హాజరు, అభ్యాస ఫలితాలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు వెంకటేశం, గౌతమి, మహేష్, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గండిపల్లిని విస్మరించిన సిఎం

**-రెండేళ్లుగా రాష్ట్రమంత్రిగా పొన్నం హుస్నాబాద్‌కు చేసింది ఏముంది..!?**
**-మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:**
ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షుడి హోదాలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని గండిపల్లి ప్రాజెక్టును సందర్శించిన ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన హుస్నాబాద్ పట్టణ ముఖ్యకార్యకర్తలు, మాజీప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టును నెలల వ్యవధిలోనే పూర్తిచేసి రైతులకు నీళ్లు అందిస్తానని ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లిని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గండిపల్లి రిజర్వాయర్‌ను స్వయంగా సందర్శించి, అధికారంలోకి వస్తే వెంటనే పూర్తిచేసి నీళ్ళు అందిస్తామన్న సిఎం రేవంత్ ఇప్పుడు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రమంత్రిగా రెండేళ్లకాలంగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణానికి చేసిందేమీ లేదని, 15రోజులు, నెలరోజులకు ఒకసారి హుస్నాబాద్‌కి రావడం, ఉదయంవచ్చి హడావుడిచేసి సాయంత్రం వెళ్లిపోవడం తప్ప ఇక్కడ ఆయన ఒరగబెట్టింది ఏమీ లేదనేది ప్రజలందరికీ తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలమద్దతు. పార్టీకార్యకర్తల ఐక్యత పనితీరుతో ముచ్చటగా మూడోసారి కూడా గులాబీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ పట్టణ ముఖ్యకార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తున్న డ్రోన్లు

**-సీడాక్ హైదరాబాద్ నిపుణుడు ప్రణయ్**

**పటాన్‌చెరు, జనవరి 19, ప్రభాతవార్త:**
మనదేశ సాంకేతిక, ఆర్థికాభివృద్ధిలో డ్రోన్ల ప్రాముఖ్యత పెరుగుతోందని, రక్షణరంగంతోపాటు వ్యవసాయం, బట్వాడా, ఆరోగ్యసంరక్షణ, సర్వేలలో కూడా అవి కీలకభూమిక పోషిస్తున్నాయని సీడాక్ హైదరాబాదు ప్రాజెక్టులీడర్ ఎం.ప్రణయ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో అటానమస్ ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్స్ డ్రోన్‌టెక్నాలజీస్‌పై నిర్వహిస్తున్న ఐదురోజుల (19నుంచి 23వతేదీవరకు) బూట్‌క్యాంపు ప్రారంభోత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. శిక్షణను పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తారు. ఈశిక్షణ ముగిసేసమయానికి, విద్యార్థులు డ్రోన్లపై పరిశ్రమలో వినియోగం, నియంత్రణలపై లోతైన అవగాహన, పెంచుకుంటారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి వక్తలను స్వాగతించగా, నిర్వాహకురాలు డాక్టర్ డి.అనిత వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. సహనిర్వాహకుడు డాక్టర్ సిహెచ్.ప్రవీణ్‌కుమార్ ఈ క్యాంపును సమన్వయం చేస్తున్నారు.

# హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసంచేసిన కాంగ్రెస్

**-బకాయి కార్డుల ప్రచారంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి**



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 12హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పట్టణంలో 2వవార్డు, 12వ వార్డుల్లో కాంగ్రెస్‌హామీల బకాయి కార్డుల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్‌తో కలిసి కాంగ్రెస్‌పార్టీ చేసిన మోసాలను క్లుప్తంగా వివరించారు. ఈసందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన 12హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసంచేస్తుందన్నారు. ఈమేరకు మున్సిపాలిటీపరిధిలో ప్రచారంనిర్వహించి కాంగ్రెస్ చేసిన మోసాలను స్థానికులకు వివరిస్తూ కాంగ్రెస్ హామీల బకాయి కార్డులను, కరపత్రాలు పంపిణీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, బాల్‌రెడ్డి, షేక్‌హుస్సేన్, రింగుల ప్రసాద్, ఆంజనేయులుగౌడ్, ఆనంద్‌కుమార్, తొంట వినయ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**-జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య**

**చిలిపిచెడ్, జనవరి 19, ప్రభాతవార్త:**
రైతులు తమపశువులకు వ్యాధినిరోధక టీకాలు(అమ్మోరు లేదా బొబ్బ రోగం) తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.వెంకటయ్య అన్నారు. సోమవారం చిలిపిచెడ్ మండల పరిధిలోని చిట్కూల్ గ్రామంలోని సర్పంచి తుపాకీ రాములు ఆధ్వర్యంలో పశువులకు గొంతువాపు వ్యాధినిరోధక టీకాలువేశారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, ఎల్ఎస్ ఆకుల గట్టయ్య, యాదయ్య, గొర్రెల, మేకల పెంపకపుదారులు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాములుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**ఝరాసంగం, జనవరి 19, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో గ్రామానికి చెందిన కొనింటి రాములు మృతిచెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మృతుడి నివాసానికి చేరుకుని రాములు భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపిపి అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, గ్రామ సర్పంచ్ వినోద బాలరాజు, పట్టణ అధ్యక్షుఉలు ఏజాజ్ బాబా, నాయకులు కోనేటి రవి, మాజీ కేతకి ఆలయ ధర్మకర్త సంగమేశ్వర్‌ముదిరాజ్‌లు పాల్గొని రాములుకు కన్నీడివీడ్కోలు పలికారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం ట్రోఫీ క్రీడలు

**-ఎంపిడివో మేరీ స్వర్ణకుమారి**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను, యువతను ప్రోత్సహించేందుకే సిఎం ట్రోఫీ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ములుగు మండల అభివృద్ధి అధికారిణి మేరీ స్వర్ణకుమారి, మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన ములుగులోని ఎంపిడివో కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వివిధ పాఠశాలల పిఈటిలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం ట్రోఫీ క్రీడలు అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. క్రీడాకారులు గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, పిఈటిలను సంప్రతించి తమపేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపివో ఖలీం, సర్పంచులఫోరం మండలాధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి, సర్పంచులు తీగుళ్ల కనకయ్య, ముత్యంరెడ్డి, లహరి శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, సురేందర్, మచ్చల కృష్ణ, ఎడ్ల పోచయ్య, బుర్కల మమత కనకయ్య, రాజు, కొమ్ము నర్సమ్మ, బోయిని శేఖర్ పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**-ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, జనవరి 19, ప్రభాతవార్త:**
కోటిమంది మహిళలను కోటీశ్వరులనుచేయడమే తమ కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వం కోటిమంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ మహిళా స్వయంసహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేనిరుణాలను 3236700రూపాయల చెక్కులు పంపిణీ, మహిళలకు ఇందిరమ్మ చీరెలను పంపిణీచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా స్వయంసహాయక సంఘంసభ్యులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం...

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 19, ప్రభాతవార్త:**
మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందని, మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానలక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో చేపట్టిన రామాయంపేట మున్సిపాలిటీకి సంబంధించిన మహిళాసంఘాలకుగాను కోటి9లక్షల యాభైమూడువేల ఒకవందయాభైరూపాయల వడ్డీలేని రుణాల చెక్కును లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఇందిరాశక్తి సంబరంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెప్మా మెదక్ జిల్లా పిడి హనుమంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ఝాన్సీ, లింగాపూర్ సర్పంచి రామకృష్ణయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, బొర్ర అనిల్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, బండారి మహేందర్‌రెడ్డి, మాజీసర్పంచి శివప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పుట్టి అక్షయ్, చింతల యాదగిరి, కాత్రియాల కొత్త రాజేందర్‌గుప్తా, నాగులు, మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి)లు మర్కు లావణ్య, స్రవంతి, రజిత, రూప, స్వాతి, జయశ్రీ, కన్నాపురం శ్రీలత, రొయ్యల స్రవంతి, చిలుక కవిత, లావణ్య తోపాటు వివిధగ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, డ్వాక్రా సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో సమస్యల పరిష్కారవేదిక

**-ఇంజనీర్ ఎలక్ట్రికల్ డి.చంద్రశేఖర్**

**సిద్దిపేట రూరల్, జనవరి 15, ప్రభాతవార్త:**
విద్యుత్ వినియోగదారుల సమస్యలపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని విద్యుత్‌భవన్‌లో ఈనెల 20న సిజిఆర్ఎఫ్ (కస్యూమర్ గ్రీవెన్సెస్ రీడ్రెసెల్‌ఫోరం) హైదారాబాద్ ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ఇంజనీర్ ఎలక్ట్రికల్ డి.చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఉదయం 11గంటలనుంచి మధ్యాహ్నం 2గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదులను తెల్లకాగితంపై రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చునని ఫిర్యాదు చేయడానికి ఎటువంటి నమూనా లేదు, ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నకలు సైతం అవసరం లేదన్నారు. కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ రూరల్ టిజిఎస్సిడిసిఎల్ హైదారాబాద్‌నుంచి ఎస్.రామానుజనాయక్, సిజిఎంమెంబర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం



శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం జరిపిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్‌గ్రామంలో మాఘ అమావాస్య సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీఅలివేలుమంగ పద్మావతీసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రపాణి నేతృత్వంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామవీధుల్లో ఊరేగించి వేంకటేశ్వర సుదర్శన మూలమంత్ర ఆవాహనం, పూర్ణాహుతి క్రతువును నిర్వహించారు. అనంతరం అలంకరించినవేదికపై శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి, అలివేలుమంగల ఉత్సవవిగ్రహాలను ఆసీనులనుగావించి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, జయజయధ్వానాల మధ్య వైష్ణవ సంప్రదాయంతో స్వామివారి కళ్యాణోత్సవాన్ని మంగళగిరి అనంతకృష్ణ, మంగళగిరి కొండల్, తిరునగరి సత్యనారాయణ, లింబాద్రిలు వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకే వీబీజీ రాంజీ పేరు

**మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు**



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మోడీ సర్కార్ దేశంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కొత్త చట్టాలు తెచ్చారని.. మోడీ కొత్త చట్టాలు తెస్తే కాంగ్రెస్ రాజకీయాల కోసం అడ్డు చెబుతుందని అందుకే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగవుతుందని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు ఉన్న పని దినాలను 125కి మోడీ పెంచారని, దీంతో కాంగ్రెస్ నాయకులకు ఏం నష్టం వస్తుందో చెప్పాలన్నారు. వీబీజీ రాంజీ అనే పేరు కాంగ్రెస్‌ను కలవరపెడుతుందన్నారు. గాంధీజీ కలలు కన్న రామరాజ్యం కాంగ్రెస్‌కు నచ్చడం లేదన్నారు. సమాజ మార్పు కోసం వీబీజీ రాంజీ పేరు పెట్టామన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు మున్సిపాలిటీలకు ఎన్నినిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలకు కేంద్ర సర్కార్ 15వ ఫైనాన్స్ కింద నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలు గెలుచుకుంటుందన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వీబీజీ రాంజీ కార్యశాల ఆలయన పాల్గొని మాట్లాడారు. వీబీ జీ రాం జీ పథకం కేవలం ఉపాధి హామీ పథకం మాత్రమే కాదని వికసిత భారత్ లక్ష్యాన్ని నెరవేర్చే ఒక గొప్ప సంకల్పం అని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఈ పథకాన్ని కావాలనే విమర్శిస్తున్నాయే తప్ప చేసేదేమిలేదన్నారు. ఆయా కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,నాయకుల వంగ రామచంద్రరెడ్డి, తుంగ కనకయ్య, నలగామ శ్రీనివాస్ పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో ప్రజావాణికి హాజరైన అధికారులు

## ప్రజావాణికి 7 దరఖాస్తులు...

**పెద్దశంకరంపేట, జనవరి 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఆయా గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యలపై దరఖాస్తులు అందించారని, వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతీకుమార్, ఎంఈఓ వెంకటేశం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

**పెద్దశంకరంపేట, జనవరి 19, ప్రభాతవార్త :** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలని కోరుతూ రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా భౌగోళికంగా, పరిపాలనపరంగా హైదరాబాద్ కేంద్రంగా ఉన్న చార్మినార్ జోన్‌కు అనుకూలంగా ఉందని, అక్కడ విలీనం చేస్తే పనితీరు మెరుగవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, సేవల సమర్థత కోసం జోన్ మార్పు అవసరమని వారు డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



బాకీ కార్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 19, ప్రభాతవార్త :** గడిచిన బిఆర్ఎస్ పాలన కాలంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మున్సిపాలిటీ పార్టీ ఇంచార్జ్ రాజనర్సితో కలిసి ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతివార్డులో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పేదల సంక్షేమానికి ఎన్నో చారిత్రాత్మకనిర్ణయాలు తీసుకున్నామన్నారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అబద్దాలకు అంబాసిడర్‌గా రేవంత్‌రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి ఇంటికి, గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 38 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్‌లు కసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, మండుల వరలక్షి ్మ, రామప్ప, నాని పాల్గొన్నారు.

## తప్పులతడకగా ఓటర్ లిస్ట్ : కమ్మరి శ్రీనివాస్



మాట్లాడుతున్న బిజెపి నేత కమ్మరి శ్రీనివాస్

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఓటరు జాబితా తయారీ, వార్డుల విభజన, కొత్త ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకున్నాయని బిజెపి నాయకులు కమ్మరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నాయకులు, ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఒత్తిడులకు లోబడి మున్సిపల్ అధికారులు పనిచేస్తూ, తమ ఇష్టానుసారంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వైఖరి వల్ల ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్‌లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు బలపడుతున్న తీరు, ప్రతి వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాదరణ పొందుతున్న వాస్తవాన్ని ఓర్చుకోలేని అధికార పార్టీ, గత ప్రభుత్వానికి చెందిన కొందరు నాయకులు బిజెపిపై అణిచివేత ధోరణిని అవలంభిస్తున్నారని విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌పరిధిలోని ఓటరు జాబితా, వార్డుల విభజనలో వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా తుది జాబితా విడుదల చేయడంలో బిఎల్ఓలు, సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఈ అవకతవకలపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలుచేసి, న్యాయం జరిగే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## మున్సిపల్ పీఠాన్ని బిజెపి కైవసం చేసుకోవాలి

**-మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేయాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు పేర్కొన్నారు. సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కావాలంటే మున్సిపల్‌లో బిజెపి జెండా ఎగురవేయాలన్నారు. బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన వారిలో పట్టణ యువజన నాయకుడు జోడు ప్రకాష్, తలారి శ్రీకాంత్, బాకి స్వామి, బాకి విద్యాసాగర్, తాడెం వెంకట్, కండెల నరేష్, తమ్మలి వెంకట్, ఏర్పుల శివకుమార్, జోడు భానుప్రసాద్, జోడు సాయికుమార్, హరిచారి, ఆరె సాయివికాస్, ప్రకాష్, దయ, సందీప్‌గౌడ్, కళ్యాణ్‌రామ్, సాయిదీక్షిత్, అకుల తేజ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, నాయకులు సుభాష్‌చంద్రబోస్, రామచంద్రాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్‌కుమార్, మడుగురి నరసింహా, కాశమైన సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జోడు ప్రకాష్‌కు కండువా కప్పుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు



అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

## విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య**

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** ప్రజల ఉపాధిని దెబ్బతీసే లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టం, విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు బండ్ల స్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా గజ్వేల్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగారెడ్డి, కుమార్, యాదగిరి, స్వామి, ప్రవీణ్, రాజు, రమేష్, నర్సింలు, చంద్రం, కనకయ్య, అభి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం కింద కూలీలకు పనులు కల్పించాలి

**ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి**



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):** ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ప్రారంభించి కూలీలకు పని కల్పించాలని, వ్యవసాయ పొలాల వద్దకు రోడ్లు పోసుకునేందుకు అవకాశం ఉన్నందున గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలోని నర్సరీలో మొక్కలను పెంచేందుకు ఏర్పాట్లు పూర్తిచేయాలని, ఇంటిపన్నులు వందశాతం వసూలు అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని, క్రీడల్లో యువత, విద్యార్థులు పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు సమాచారం అందించాలన్నారు. మండలంలోని కొండపోచమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయని, అపరిశుభ్రత నెలకొనకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాజామొయినొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్ ఎలియాస్‌రావు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిడివోను సన్మానించిన చాట్లపల్లి కాంగ్రెస్ నాయకులు

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):** ఎంపిడివోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.వేణుగోపాల్‌రెడ్డిని సోమవారం కాంగ్రెస్ చాట్లపల్లి గ్రామ నేతలు కలిసి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి రవీందర్‌రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ న్యాలమడుగు హనుమంతరెడ్డి, నాయకులు అఫ్జల్‌హుస్సేన్, బరిగె నర్సింలు, పానుగంటి రాజు, వార్డు సభ్యులు వర్కోళ్ల రజిత సత్యనారాయణ, బరిగె కవిత కనకయ్య, బరిగె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభ దశ రోగ నిర్ధారణతో శిశుమరణాలు తగ్గించొచ్చు

**డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధన్‌రాజ్**

**కొండపాక, జనవరి 19, ప్రభాతవార్త :** ప్రారంభ దశలోనే రోగ నిర్ధారణ చేయడంవల్ల శిశు మరణాలను తగ్గించవచ్చునని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధన్‌రాజ్ అన్నారు. సోమవారం శ్రీసత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ అండ్ రిసెర్చ్‌లో జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ అధ్వర్యంలో సిఎంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల గురించి వివరించారు. ఈకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అంతట నిర్వహించడానికి నిర్ణహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ సురేష్, చిన్న పిల్లల డాక్టర్ సృజన్, చిన్న పిల్లల గుండె జబ్బుల వ్యాధి నిర్ధరాణ వైద్యులు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిఎస్‌శ్రీనివాస్‌తోపాటు 70 మంది వైద్యులు పాల్గొన్నారు. శ్రీసత్యసాయి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిహెచ్‌డి లేని జిల్లాగా సిద్దిపేటను జిల్లాను దేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆయన అకాంక్షించారు.



లకుడారంలో మొదటి గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం : సర్పంచ్

**కొండపాక, జనవరి 19,ప్రభాతవార్త:** కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో సోమవారం నూతన పాలకవర్గం ఏర్పాడిన తర్వాత సర్పంచ్ సిహెచ్. శిల్పనర్సింలు అధ్వర్యంలో మొదటి గ్రామసభను ఏర్పాటు చేశారు. సభలో గ్రామంలోని పలు సమస్యలపై చర్చించి గ్రామాభివృద్ధికి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సదర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డు సభ్యులు, పెద్దలు, గ్రామస్తుల సహకరంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దేవిరవీందర్, ఉపసర్పంచ్ యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు కళా కర్ణాకర్, లావణ్యభిక్షపతి, వంకని రాజు, గట్టు చంద్రం, పల్లిపాటి యాదమ్మ, చింతల ప్రవీణ్, చిరబోయిన సాయిలు, దేవి నర్సింలు, తోడేటి ప్రమీల శ్రీనివాస్, నాయకులు వంకని పోచయ్య, కోడిత్యాల సంతోష్, దేవి మహిపాల్, దేవి భూపాల్, ఎండి. నవాబ్, పల్లిపాటి రాజు, కంకనాల సహదేవ్, లస్కారి ప్రసాద్, పైసా విజయ్, ముక్కని రాజు, ఎండి దస్తగిరి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దపట్నం, అగ్నిగుండాలు



పెద్దపట్నం, అగ్నిగుండాలను దాటుతున్న భక్తులు

**కొమురవెల్లి, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో హైదరాబాద్‌కు యాదవసంఘం ఆధ్వర్యంలో ఆలయ వర్గాల సహకారంతో సోమవారం పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అగ్నిగుండాల ప్రవేశం కనుల పండువగా కొనసాగగా పెద్దపట్నం చూసిన భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. పంచవర్ణాలతో పెద్దపట్నం తయారు చేసిన అనంతరం పంచ పల్లవాలు(ఐదు రకాల మామిడి,జువ్వి, రాగి, మేడి,మర్రి) కట్టెలను వరుసుగా పేర్చి అగ్నిగుండంగా మార్చారు. అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి పెద్దపట్నం, అగ్నిగుండం వరకు తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపట్నం, అగ్నిగుండాలను ఆలయ అర్చకులు దాటిన వెంటనే భక్తులు పట్నం, అగ్నిగుండాలను దాటారు. అనంతరం భక్తులు మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలను దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయ మేరకు శివసత్తులకు, ఘనాచార్యులకు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు కండువా,జాకెట్ ముక్కలతో పాటు స్వామి వారి బండారిని పంపిణీచేశారు.కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,ఆలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న కిలో వెండి కడెం తిరిగి భక్తుడికి అందజేత

**కొమురవెల్లి, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద సోమవారం ఎల్‌బినగర్‌కు చెందిన భక్తుడు పేర అశోక్ కిలో వెండి(అలంకారం) అగ్నిగుండాలు దాటే సమయంలో పోగొట్టుకున్నారు. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ సతీష్ మైక్ ద్వారా భక్తులకు ప్రకటన చేయించారు. పోగొట్టుకున్న కిలో వెండిని గుర్తించి భక్తునికి అప్పగించారు. వెండి కడెం తిరిగి అందుకున్న భక్తుడు అశోక్ పోలీసు అప్రమత్తతకు నిజాయితీకి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు పోలీసు సిబ్బందిన అభినందించారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి**




మాట్లాడుతున్న నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డిమున్సిపాలిటీ, జనవరి 19, ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లపాత్ర కీలకమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు నిర్మలాజగ్గారెడ్డి, అదనపు కలెక్టర్(రెవెన్యూ) మాధురి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రజా న్యాయవ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాత్ర,పంచాయతీరాజ్ చట్టంలోని కీలక అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్‌లు సమర్థంగా పనిచేస్తే గ్రామాలకు మంచి పేరు వస్తుందని, పంచాయతీరాజ్ చట్టంద్వారా సర్పంచ్‌లకు కల్పించిన అధికారాలు, విధులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్, తాగునీటి సరఫరావంటి ముఖ్య అంశాల్లో సర్పంచ్‌లు చురుకుగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూలమన్నారు. ప్రజా ప్రతినిధులుగా సర్పంచులు విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సర్పంచులు మాత్రమే హాజరుకావాలని, ఇతరులకు అప్పగించరాదని స్పష్టంచేశారు. గ్రామ పంచాయతీ ప్రాథమిక విధులు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం, గ్రామ కార్యదర్శుల బాధ్యతలపై వివరించారు. జిల్లాలో 613 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, ఒక్కో బ్యాచ్‌కు 100 మందికి శిక్షణ అందిస్తామని జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమాలు ఈరోజు నుంచి మార్చ్ 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ బాధితురాలికి అందజేత

**నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ అధికారులు**

**సిద్దిపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సులో పోగొట్టుకున్న మూడు తులాల బంగారు అభరాణాలు, రూ.17వేల నగదును తిరిగి బాధితురాలికి సోమవారం అందించి ఆర్టీసీ అధికారులు నిజాయితీని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాజిగిరి గాజులరామారంకు చెందిన మిద్దె మంజుల సికింద్రాబాద్‌లో సిద్దిపేట డిపో బస్సు ఎక్కి కొమురవెల్లి కమాన్‌వద్ద దిగేక్రమంలో తన వద్ద ఉన్న బ్యాగును బస్సులో మరిచిపోయారు. డ్యూటీ కండక్టర్ ఎం.సతీష్‌రెడ్డి విధులు ముగించుకునే క్రమంలో ప్రయాణీకులు సిద్దిపేటలో దిగిపోగానే మొత్తం బస్సును ఒకసారి చెక్ చేయగా అందులో సీట్ కింద ఒక చిన్న బ్యాగును గమనించి డిపోలో గల ఆకుల రాజేందర్ ఎడిసికి తెలియజేశారు.బ్యాగు పోగొట్టుకున్న బాధితురాలు వెంటనే డిపోకు వచ్చారు. బాధితురాలి ఎదుటే చెక్ చేయగా బ్యాగులో మూడు తులాల బంగారు అభరాణాలు, రూ.17 వేల నగదు ఉన్నట్లు గుర్తించారు. నిజానిర్ధారణ చేసుకున్న ఆర్టీసి అధికారులు బంగారు అభరణాలు, నగదు తనకు ముట్టినట్లు రాయించుకొని ఈ విషయాన్ని అసిస్టెంట్ డిపో మేనేజర్‌కు కనుకలక్ష్మీ దృష్టికి తీసుకెళ్లి ఆమె ఆదేశాల మేరకు బాధితురాలికి తిరిగి అప్పగించారు.

## దేవాలయానికి వాటర్ ప్యూరిట్ బహూకరణ

**సిద్దిపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో స్నేహ ఆర్థిక సహాయంతో శ్రీకార్యసిద్ది బాల అంజనేయస్వామి దేవాలయానికి సోమవారం క్లబ్ అధ్యక్షుడు కూర శ్రీనివాస్ చేతుల మీదుగా వాటర్ ప్యూరిట్ దేవాలయ అధ్యక్షుడు అయిత బాలరాజేశంకు అందజేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ భక్తులకు శుద్దీకరణ చేసిన తాగునీటికి అందించడానికి వాటర్ ప్యూరిటీ అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చిగుళ్లపల్లి మంజుల, కూర శ్రీనివాస్, నాగమల్ల కిషన్, సంధ్య, మర్యాల వీరేశం, క్యాస బాలయ్య, మురంశెట్టి సంతోష్‌కుమార్, లింగా శ్రీనివాస్, గందె సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

**బెజ్జంకి, జనవరి 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్దిదారులకు రూ.293364 విలువగల కళ్యాణలక్ష్మీ చెక్కులను, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 41 మంది లబ్దిదారులకు అందజేశారు. అనంతరం చిలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం, గ్రామంలో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుడెల్లి శ్రీకాంత్, దేవాలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### షెల్గిరా పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభోత్సవం

**మనూర్, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని షెల్గిరా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడింగ్ సంస్థ, సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ శ్రీశైలం, మండల విద్యాధికారి శెట్కారర్ రాజశేఖర్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో రూమ్‌టు రీడ్ రాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు పురంజాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్‌కుమార్, ఉపాధ్యాయులు వీరయ్య, నర్సింలు, రాములు, విఠల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన కొండపోచమ్మ అమ్మవారి ఉత్సవాలు

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని తీగుల్ నర్సాపూర్ సమీపాన వెలసిన శ్రీకొండపోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు హైదరాబాద్ నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు వివిధ రకాల రంగులతో కడవలను అలంకరించి డప్పుచప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

**ఆకర్షణగా పోతరాజుల, హిజ్రాల నృత్యాలు**

జాతరలో అమ్మవారికి హిజ్రాతో బోనాలను సమర్పిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని హైదరాబాద్ నుండి భక్తులు పెద్దఎత్తున హిజ్రాలను తీసుకువచ్చి వారితో బోనం ఎత్తి పోతరాజుల విన్యాసాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతర మొదటి వారం కావడంతో ప్రతిసారి హైదరాబాద్ నుంచి సాయియాదవ్ అనే భక్తుడు అమ్మవారి వద్ద పెద్దఎత్తున ఈవెంట్ నిర్వహించడం ఒక ప్రత్యేకతగా నిలుస్తుంది. అంతకుముందు గ్రామ సర్పంచ్ ఏలూరి సంధ్య శ్రీనివాస్, ఆలయ ఈవో రవికుమార్, మాజీ సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు.

## బ్యూటిషియన్ కోర్సుశిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న బ్యూటీషియన్ కోర్సు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యూటీషన్ కోర్సు కాల వ్యవధి రెండు నెలలు ఉంటుందని, కోర్సు ఫీజు రూ 1500 ఉంటుందన్నారు. ఈ శిక్షణ పొందిన మహిళలు బ్యూటిషన్‌గా స్వయం ఉపాధి పొందవచ్చని ఇందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 27 తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఈ నెల 28 తేదీ నుండి కళాశాలలో బ్యూటిషన్ కోర్స్ ప్రారంభం అవుతుందని, 18 ఏళ్ల కనీస వయసు కలిగి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళలందరు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యూటీషియన్ కోర్సు కన్వీనర్ 9949439039 నెంబర్‌కు లేదా స్వయంగా కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలి

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు**

**మెదక్ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సోమవారం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా మెదక్‌లోని పోస్ట్‌ఆఫీస్ వద్ద సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 1982 జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యతపై సంయుక్త పోరాటానికి పిలుపునివ్వగా పోలీసుల కాల్పుల్లో రైతులు మరణించారన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం జనవరి 19న కార్మిక, కర్షక మైత్రి ఐక్యత దినంగా నిర్వహిస్తున్నామన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల సేవల కోసం కార్మికుల పొట్టలుకొడుతుందన్నారు. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తుందని దుయ్యబట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గం బతుకులను బానిసలుగా మార్చే కుట్రలు చేసిందన్నారు. 4 లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు, ఉద్యోగులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికే కొన్నిరంగాల కార్మికులకు బాసటగా ఉన్న లేబర్ వెల్ఫేర్ బోర్డులు ప్రస్తావనే లేబర్ కోడ్‌లలో లేదన్నారు. కనీస వేతనం ఎలా నిర్ణయిస్తారో లేదన్నారు. ఇప్పటివరకు కార్మిక వర్గానికి బాసటగా ఉన్న చట్టాల స్థానంలో యాజమాన్యాలు లాభాలను పెంచుకునే విధంగా కార్మిక వర్గాన్ని బానిసత్వంలో నెట్టి వేసే విధంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని తీవ్రంగా విమర్శించారు. ఫిబ్రవరి 12న కార్మిక వర్గం దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు. దీనికి వ్యవసాయ కార్మికులు, రైతులు మద్దతుగా నిలవాలన్నారు. బహిరంగ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాగయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌరయ్య, నాగేందర్ రెడ్డి, సంతోష్, నాగరాజు, బస్వరాజు, బాబు, కవిత, షౌకత్, సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుక్క రాములు

## వీరభద్ర ఆలయంలో రుద్రహోమం

**-మూడుచింతల నరేందర్‌రెడ్డి**

**గుమ్మడిదల, జనవరి 19, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూడు చింతల నరేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమావాస్య సందర్భంగా వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక రుద్రహోమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయంనుంచే ఆలయం లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రుద్రహోమం శాస్త్రోక్తంగా జరిగింది. మూడుచింతల నరేందర్‌రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, కుటుంబ శ్రేయస్సు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. రుద్రహోమం అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్న నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, వీరభద్రస్వామి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రావణ్‌రెడ్డి, సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శనలో ఖేడ్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థుల నృత్య ప్రదర్శన


నృత్య ప్రదర్శించిన విద్యార్థులు దృశ్యం

**నారాయణఖేడ్, జనవరి 19, ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన సంగారెడ్డి జిల్లా కొల్లూర్‌లో నిర్వహిస్తున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాల విద్యార్థుల వక్రతుండ మహాకాయ గీతం నృత్యప్రదర్శన ఇవ్వడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన అత్యద్భుత ప్రదర్శనను సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కొల్లూరు గాడియం అంతర్జాతీయ పాఠశాలలో ప్రారంభమైన దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాష్‌రెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎస్సీఆర్టీ డైరెక్టర్ రమేష్, డిఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అద్భుతమని వారిని అభినందిస్తూ ప్రశంస పత్రాలు, మొమెంటోను అందజేశారు.. కార్య క్రమంలో జిహెచ్ఎం మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, దస్సింగ్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోర్గి పాఠశాలలో దరఖాస్తులు స్వీకరణ

**నాగల్‌గిద్ద, జనవరి 19, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మోర్గిగ్రామంలోని మోడల్ పాఠశాలలో 6,7,8, 9,10వ తరగతుల్లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులను ఈనెల 28వ తారీఖునుంచి ఫిబ్రవరి 28వ తేదీవరకు స్వీకరిస్తామన్నారు. ఓసిలు 2వందలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఈడబ్ల్యుఎస్, పిడబ్ల్యుడిలు 1254రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 19న ప్రవేశపరీక్షలు నిర్వహిస్తామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోర్గి పాఠశాల ప్రిన్సిపాల్ సూచించారు.

## మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

**-ఎంఆర్వో సహదేవ్‌కు మండల ప్రజల వినతి**


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**చిలిపిచెడ్, జనవరి 19, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని డిమాండ్ చేస్తూ చిలిపిచేడ్ మండల ప్రజలు మండల ఎంఆర్వో సహదేవ్ కు, ఎంపిడిఓ ప్రశాంత్‌కు వినతిపత్రం సమర్పించారు. రాజధాని హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న జిల్లాను తీసుకెళ్లి రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలిపేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మండలప్రజలు వాపోతున్నారు. విద్య, ఉద్యోగ, ప్రమోషన్ల విషయంలో తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటిదాకా బిఆర్ఎస్ ప్రభుత్వం తమ డిమాండు తొక్కిపెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సునీల్ చౌహన్, వ్యవసాయ అధికారి రాజశేఖర్‌గౌడ్, కార్యదర్శి కృష్ణ, కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాండరి, రామకిష్టయ్య, లింగాగౌడ్, కొండల్‌లు పాల్గొన్నారు.

## అక్రమ మట్టితవ్వకాలను అడ్డుకోండి


మట్టి తరలించడానికి తీసిన గోతులు

**హత్నూర, జనవరి 19, ప్రభాతవార్త:**
హత్నూర మండలం గుండ్లమాచనూర్, రెడ్డిపాలెం గ్రామాల సరిహద్దుల్లో అనుమతిలేని అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతుందని స్థానికులు పలువురు ఆరోపించారు. గుండ్ల మాచనూర్, రెడ్డిపాలెం గ్రామాల ప్రధాన రహదారి సమీపంలో రాత్రిపూట మట్టిని జెసిబిలతో తీసి, టిప్పర్లలో ఇతర ప్రాంతాలకు అమ్ముకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు తగిన చర్య తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## న్యాయం చేసి భూములు తీసుకోవాలి

**కంది, జనవరి 19, ప్రభాతవార్త:**
రైతులకు న్యాయం చేశాకే ప్రభుత్వం తమభూములను తీసుకోవాలని మండలపరిధిలోని చేర్యాల రైతులు డిమాండ్‌చేశారు. మండల పరిధిలోని చేర్యాలగ్రామ శివారులోని 741 సర్వే నంబర్‌లో సాగులో ఉన్న అసైన్డ్ భూములను పేదరైతుల నుంచి లాక్కోవద్దని, భూములపై ఆధారపడి జీవిస్తున్న పేదల కడుపుకొట్టవద్దన్నారు. సోమవారం గ్రామ సర్పంచి చేవెళ్ల రేఖవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 100మంది రైతులు, గ్రామస్థులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సర్పంచి, గ్రామరైతులు మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమలకు భూమిని సేకరిస్తే, ఎకరాభూమికి కనీసం 2కోట్లరూపాయలను పరిహారంగా చెల్లించాలని, ఇంటికో ఉద్యోగం కేటాయించాలని డిమాండ్‌చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి పేదరైతులకు న్యాయం జరిగేలా చూడాలని వినతిచేశారు. కార్యక్రమంలో సర్పంచి చేవెళ్ల రేఖవెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచి శ్రవణ్‌కుమార్, ముక్కగల్ల విష్ణు, ఎం.ప్రభు, బి.బిక్షపతి, మాజీ ఉప సర్పంచి భూషణం, భూమయ్య, జగదయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమిపూజలో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 19, ప్రభాతవార్త:**
మున్సిపల్ పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో గౌరవ నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంలోభాగంగా తెలంగాణ కాంగ్రెస్‌ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదులక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఐదులక్షల రూపాయలు మాత్రమే కాకుండా, తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తిచేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషిచేస్తున్న ప్రభుత్వాధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్‌శాఖ అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ పట్టణంలో ఎమ్మెల్యే సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ప్రభుత్వాధికారులు, హౌసింగ్ అధికారులు, పట్టణ పెద్దలు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**ప్రీప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే..**
నారాయణఖేడ్ మండలపరిధిలోని అల్లాపూర్ గ్రామపంచాయతీ మల్లారెగడితండాలో సోమవారం ప్రభుత్వపాఠశాలలో ప్రీప్రైమరీ స్కూలు ఏర్పాటులో భాగంగా ప్రీప్రైమరీ స్కూల్‌ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ స్కూల్‌ని ఏర్పాటుచేస్తుంది. ఇది 2025-26 విద్యాసంవత్సరం నుంచి 210పాఠశాలలు మొదట ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రీప్రైమరీ స్కూళ్లద్వారా స్థానిక చిన్నారులు ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయించకుండా విద్య పొందవచ్చని ఆలోచనచేసి స్కూలు ఏర్పాటుకు మా ప్రభుత్వం కృషిచేసిందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు, తహేర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరిరెడ్డి మాజీ ఎంపిటిసి, అల్లాపూర్ గ్రామసర్పంచి లక్ష్మీబాయి, ఉపసర్పంచి రామ్‌శెట్టి, అల్లాపూర్‌గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు తహసీల్దారర్ కార్యాలయ అదనపు గదుల ప్రారంభోత్సవం


తహసీల్దార్ కార్యాలయం దృశ్యం

**చౌటకూరు, జనవరి 19, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయ అదనపు గదులను మంగళవారం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. 2020 లో చౌటకూరు ప్రత్యేకమండలంగా ఏర్పడగా, గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటుచేసి పనులను అందిస్తూ వచ్చారు. కార్యాలయానికి రెగ్యులర్ సిబ్బందిని నియమించడంతో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతుండటంతో శాశ్వతభవనం నిర్మించేంతవరకు ప్రస్తుతం కొనసాగుతున్న కార్యాలయం భవనంపై అదనపు గదులు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించాలని మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి అదనపు గదుల నిర్మాణానికి 5లక్షల రూపాయలను మంజూరు చేయించేందుకు హామీ ఇవ్వగా, గ్రామసర్పంచి పార్కల రాంరెడ్డి తన సొంతనిధులు వెచ్చించి అదనపు గదులను నిర్మించారు. అదనపు గదులు ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తయితే మండలానికి కొత్తగా నియమితులైన 7గురు గ్రామ పాలన అధికారులకు, ఆయాగ్రామాల నుంచి తహసీల్దార్ కార్యాలయానికివచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొత్తగా నిర్మించిన అదనపు గదులను మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, సర్పంచి పార్కల రాంరెడ్డిలు ప్రారంభించనున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు నిధులు...**
మండల కేంద్రమైన చౌటకూరులోని 5 అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులకు గాను 12.50లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని సర్పంచి పార్కల రాంరెడ్డి తెలిపారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి 2.50లక్షల రూపాయల ఎస్డీఆర్ఎఫ్ నిధులు మంజూరయినట్లు పేర్కొన్నారు. మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించనున్నట్లు సర్పంచి పార్కల రాంరెడ్డి పేర్కొన్నారు.

## గ్రేటర్ హైద్రాబాద్ ఉపాధ్యక్షులుగా వాలేశెట్టి క్రాంతి



వాలేశెట్టి క్రాంతికి నియమాకపత్రం అందచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జనవరి 19, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం పట్టణానికి చెందిన వాలేశెట్టి క్రాంతి రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంగం గ్రేటర్ హైద్రాబాద్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ సోమవారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు దినేష్ పాటిల్‌లు ఉత్తర్వు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజప్ప, సెంట్రల్‌కమిటీ సభ్యులు, క్రమశిక్షణకమిటీ సభ్యులు శెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సరాఫ్‌పల్లిలో తాగునీటి బోరు ఏర్పాటు

**చౌటకూరు, జనవరి 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సరాఫ్‌పల్లిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు గ్రామ సర్పంచి నందికంటి రామచంద్రారెడ్డి బోరు ఏర్పాటుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి బోరు తవ్వకానికి శ్రీకారం చుట్టారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాగునీరు, విద్యుత్, మురుగుకాల్వల నిర్మాణాలకు ప్రత్యేక దృష్టిని సారించామన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకుపోయి పక్కా ఇళ్లను మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

**-సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఎ.కృష్ణ**


క్రీడాకారులు గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 19, ప్రభాతవార్త:**
క్రీడలను ప్రోత్సహించే వారిని గౌరవించడం ప్రతి క్రీడాకారుడి బాధ్యత అని వాలీబాల్ క్రీడాకారులు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిని ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. స్వామివివేకానంద జయంతి సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకుగాను ఈసన్మానం చేపట్టారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ. కృష్ణ, పిఈటీ, కబడ్డీకోచ్ అమ్మగారి విష్ణువర్ధన్‌రెడ్డి తదితర క్రీడా ప్రముఖులు పాల్గొని గోవర్ధన్‌రెడ్డిని అభినందించారు. క్రీడల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే

**-టోర్ని విజేతకు కప్ బహూకరణ**



కప్‌ను అందచేస్తున్న మాజీ గౌరవ అధ్యక్షులు జగదీశ్వర్

**మనూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ గౌరవ అధ్యక్షులు జగదీశ్వర్, ఎస్ఐ కోటేశ్వరరావులు అన్నారు. మండల పరిధిలోని మాయికోడ్‌లో నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి జగదీశ్వర్, కోటేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకాలను ఉద్దేశించి ప్రసంగించారు. టోర్ని ముగింపులో రుద్రారం, బెల్లాపూర్ జట్లు తలపడగా బెల్లాపూర్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు 21111 రూపాయలు, రన్నర్‌గా నిలిచిన రుద్రారం జట్టుకు 11111లు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్, కోటేశ్వరరావులు క్రీడల్లో ప్రతిభనుచాటిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్న ఫ్రెండ్స్ డెవలపర్స్, సహస్ర డెవలపర్స్‌లు కర్ణం శివశంకర్, శంకర్‌లు నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి కర్ణం కృష్ణ, గ్రామస్థులు సుధాకర్, గాండ్ల రాజుకుమార్, చంద్రకాంత్, శివకుమార్, గంగయ్య స్వామి, అశోక్, సుభాష్, దశరథ్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

**-వాహన చోదకులతో సిఐ అనిల్‌కుమార్**

**చౌటకూరు, జనవరి 19, ప్రభాతవార్త:**
వాహనాలతో రోడ్డెక్కిన వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జోగిపేట సిఐ అనిల్ కుమార్ అన్నారు. మండలపరిధిలోని శివంపేట బస్టాండ్‌వద్ద సోమవారం రోడ్డుభద్రతమాసోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను, కారుచోదకులు సీటుబెల్టును విధిగా ధరించి తమ వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న పరిశ్రమలు, పెట్రోల్ బంక్‌ల యజమానులు జాతీయ రహదారి పైకి వచ్చేందుకు అవకాశంలేదని, అందుకు సర్వీసురోడ్డును ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశం, నాయకులు మల్లికార్జున్‌గౌడ్, కోడూరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో వేడెక్కిన రాజకీయం

**-ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం**



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

**సంగారెడ్డిమున్సిపాలిటీ, జనవరి 19, ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో సంగారెడ్డి మున్సిపాలిటీపరిధిలో రాజకీయ వేడి మొదలైంది అభ్యర్థుల ఎంపికలో ఆయా ప్రధాన పార్టీల నాయకులు నిమగ్నమయ్యారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు తమకు టికెట్‌ను సాధించాలనే లక్ష్యంతోతమప్రయత్నాలు చేయడంతో పట్టణంలో ఎక్కడ నలుగురు చేరినా, రాజకీయ చర్చలే జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే రానుందని తేలిపోవడంతో సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్తును తేల్చే, బి-ఫారాలను సాధించేపనిలో నిమగ్నమయ్యారు. పార్టీల ప్రధాన నాయకులు కూడా గెలుపుగుర్రాల వేటలో నిమగ్నమై ఎవరికి బి-ఫారం ఇస్తే గెలిచే అవకాశాలు ఉన్నాయో ఆరాతీస్తున్నారు. ఇటు రాజకీయ నాయకులు తమ ఎన్నికల వ్యూహంలో నిమగ్నం కాగా, ఎన్నికలు నిర్వహించే అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రకటించగా, పోలింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేశారు. సోమవారం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం తారా డిగ్రీ కళాశాలను సందర్శించి అధికారులకు పలుసూచనలు చేశారు.

## హెల్మెట్ ధరించిన వ్యక్తిని అభినందించిన సిఐ


వాహనచోదకుడిని అభినందిస్తున్న సిఐ జక్కుల హనుమంతు

**న్యాల్‌కల్, జనవరి 19, ప్రభాతవార్త:**
తప్పుచేస్తే శిక్షించడమే కాదు మంచిచేస్తే మెచ్చుకోవడం సైతం తమకు తెలుసని హద్నూర్‌పోలీసులు నిరూపించుకున్నారు. రోడ్డుభద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని అరైవ్ అలైవ్ కార్యక్రమంలోభాగంగా సోమవారం మండలపరిధిలోని గంగ్వార్ గ్రామశివారులోని జహీరాబాద్-బీదర్ రోడ్డులోని ముల్తానీబాబా దర్గావద్ద వాహన చోదకులకు, గతంతో రోడ్డుప్రమాదాలకు గురైన బాధితులకు, కుటుంబసభ్యులకు జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ దోమ సుజిత్‌లు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అటుగా హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తిని గుర్తించి దగ్గరకు వెళ్లి హెల్మెట్ ధరించి వాహనాన్ని నడుపుతున్నందుకు సంతోషం వ్యక్తంచేస్తూ వాహనచోదకుడిని ప్రత్యేకంగా అభినందించారు.

## విశ్రాంత మండల విద్యాధికారి సేవలకు గుర్తింపు


విశ్రాంత మండల విద్యాధికారికి మొమెంటో అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 19, ప్రభాతవార్త:**
రాజస్థాన్ రాష్ట్రంలోని మౌంట్ అఫ్‌లో బ్రహ్మకుమారిసంస్థ నిర్వహించే ఆధ్యాత్మిక రాజయోగ సమ్మేళనంలో సంగారెడ్డి జిల్లా విశ్రాంత మండల విద్యాధికారి చేసిన సేవలకు గుర్తింపుగా అభినందించడం జరిగింది. 47 సార్లు రక్తదానం, సుమారు 800 బాలకార్మికులను బడిబాట పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం, ఎన్‌సిసి అధికారిగా విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించడం, విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం, వంటి పలు కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు బ్రహ్మకుమారి సంస్థ సమాజసేవ విభాగము ప్రత్యేక కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్యకు మొమెంటో అందించడం జరిగింది. అలాగే కేంద్రప్రభుత్వం, బ్రహ్మకుమారిసంస్థ సంయుక్తంగా నిర్వహించే సంఘం ప్రాజెక్టు ద్వారా సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించి, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సంస్థ కోరింది.

## బాకీ కార్డులు ప్రతి ఇంటికి చేరవేయాలి

**-మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**


మాట్లాడుతున్న మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి

**సదాశివపేట, జనవరి 19, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ బాకీ కార్డులను విస్తృతంగా ప్రతి ఇంటికి చేరవేయాలని మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి అన్నారు. సోమవారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్‌పార్టీ చేసిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అందించిన బాకీ కార్డుని ప్రతి ఇంటికి చేరవేయాలని, ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సమాధానం చెప్పమని అడగటం వాళ్ళ బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న, పట్టణ ప్రధానకార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్‌పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, చిక్కుల మల్లేశం, రామ్‌శెట్టి, అక్బర్‌హుస్సేన్, మున్సిపల్ మాజీకౌన్సిల్ సభ్యులు సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్‌గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, మహమ్మద్ నసీరుద్దీన్, సమీ, ఇంద్రమోహన్‌గౌడ్, కళిం పటేల్, సత్యనారాయణగౌడ్, పెద్ద గౌడ్, యువత అధ్యక్షులు నాని, ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పు నర్సింలు, మైనారిటీ అధ్యక్షులు కామీలెన్సర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు రోషన్‌పటేల్, అనుబంధసంస్థ అధ్యక్షులు బిఆర్ఎస్ కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న ఆశావహులు పెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షలు

**-ప్రభుత్వ సహాయ న్యాయవాది శ్రీధర్‌రెడ్డి**
**-లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి**



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాదులు

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:**
బాల్యవివాహాలకు పాల్పడితే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని, అదేవిధంగా విద్యార్థినీవిద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, చట్టాలపై అవగాహన ఉండాలని ప్రభుత్వ సహాయ న్యాయవాది డి.శ్రీధర్‌రెడ్డి, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణిలు అన్నారు. సోమవారం, జాతీయ, తెలంగాణరాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ న్యాయమూర్తి ఎం.హేమలత ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికలపాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజిపి డి.శ్రీధర్‌రెడ్డి, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి, హాజరై మాట్లాడుతూ, విద్యార్థినీవిద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎజిపి పి.సుధాకర్, న్యాయవాది ప్రభు, అధ్యాపకులు టి.జ్యోతి, కె.స్వరూపరాణి, జై.శైలజ, లీగల్‌సర్వీస్ సిబ్బంది టి.ఆంజనేయులు, టి.అరుణ, డా.వై.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై సిఐ శివలింగం అవగాహన

**-ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం**

**జహీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:**
ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలకు దూరంగా ఉంటామని పట్టణ సిఐ శివలింగం అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సోమవారం అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించి వాహనచోదకులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ వినయ్‌కుమార్, పోలీసు సిబ్బంది, ప్రమాదబాధితులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.